ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 11-10-1964

గడచిన రోజులు

24

(పెట్టెంబరు 27వ తేదీ తరువాయి. ఆ అధ్యాయం 22 అని పొరపాటున ముద్రించబడినది. అది 23వ అధ్యాయం.)

1937లో కాంగ్రెస్ మంత్రి వర్గం రాజాజీ నాయకత్వాన ఏర్పడిందని, అప్పుడు శ్రీ బులుసు పాంబమూర్తిగారు శాసనసభ అధ్యక్షుడుగా ఎన్నికయినారని చెప్పుకున్నాం పాంబమూర్తిగారిని, మహర్షి బులుసు పాంబమూర్తిగారు సేవారు. వారు మంచి పార్టీక్ష్‌లో వున్న రోజులలో నెల్లుకుటు, తలపాగా, మోటారుసైకిల్ ఎంతో దర్జాగావుండేవారు. 1920 లో గాంధీజీ పిలుపు రాగానే సర్వము త్యజించి నెల్లుకూటులోంచి, గాంధీ గారిలాగే కొల్లాయిగుడ్డ కట్టిన త్యాగపురుషులవటంచేత వారిని మహర్షి అనేవారు

తూర్పు గోదావరిజిల్లాలో, కాకినాడ, రాజమండ్రీలు సత్యాగ్రహోద్యమానికి కేంద్రాలుగావుండేవి. 1930-31 లో ఉప్పు సత్యాగ్రహం ముఖ్యమయిన కార్యక్రమం అవటంచేత సముద్ర తీరపట్టణాలు సత్యాగ్రహకేంద్రాలుగా వుండేవి. అందుచేత తూర్పు గోదావరి జిల్లాలో, కాకినాడ రేవుపట్టణం అవటంచేత కాకినాడకి అంతా అక్కడే వుండేది. వేలంగి కలపలు రావటంచేత రెండు రేవులు మేమంతా అక్కడే గడిపాం అందుచేత అవాటి ఉద్యమపు తూరాడి అంతా మా హృదయంలో నాటుకుపోయింది.

1930-31 వుద్యమంలో తూర్పు గోదావరిజిల్లా డివ్యూటి సూపరింటెండెంటు, ముస్లిమాన్ పోలీసు సూపర్డెంటుగారు "దప్పులసుబ్బారాయుడు," మరియు రాజమండ్రి మరపుజాబితి ఉప్పుల సుబ్బారాయుడు అనుపేరు, రావు బహదూర్ బిరుదునీకిచ్చారాయుడు. ఆయనను — సుబ్బారావు గారు అనేవారు ఆ వుద్యమపు రోజులలో ఎక్కడ మీటింగు జరిగినా ఆ సమయాలు కాయించి మీటింగులో ఏమీ చెప్పకపోయినా గందర గోళం చేశారు అందుచేత ప్రజలంతా "దప్పుల సుబ్బారాయుడు" అనేవారు అదే వారి పాత్రకు వ్యవహార నామము!

ఆరోజులలో దప్పులసుబ్బారాయుడు బులుసు పాంబమూర్తిగారి తలచిచేటట్లు లాంఛాన్ కియించారు ఆ లాంఛార్థి జరిగిన పాట పాయంత్రానికే పాంబమూర్తిగారు మరణించారనే వుకారు అంధ్ర దేశమంతటా ప్రసరించింది. కాని చెప్పుతగులుట స్మృతి తప్పుట నిజమైనా ప్రాణం దక్కింది ఉరగి 1937లో పాంబమూర్తిగారు కాంగ్రెస్ సభాధ్యక్షులు అయినప్పుడు దప్పుల సుబ్బారాయుడుని పిలిపించి అయిన్నుడు నిన్ను చెప్పుకింద తేలుసు గారవేట్లు. కాని చేయగలను, కాని క్షమించాను అని దిప్పి తన ఔదార్యాన్ని గాంధీ తత్త్వంలోని శాంతి పుంజాన్ని చూపించారు.

భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు ఉరిశిక్షలు

1931-3 లో కరాచీ కాంగ్రెసు సభజరిగింది అప్పుడేడ్కి అప్పెంబ్లీలో, బంబులు వేశారన్న నేరానికి, అంతకు ముందర ఎవరో తెలవారిని చంపారనే నేరాన్ని మోపి, విప్లవవాదులైన ముగ్గురు యువకులకు వురి శిక్ష విధించారు వారే భగత్‌సింగ్ రాజగురు సుఖదేవ్‌లు వారందరు నవయౌవనులైన విద్యార్థులు గాంధీజీ స్వయంగా గవర్నర్ ఇర్విన్‌గా వున్నాడ్డు ఇర్విన్ ప్రభువును కలుసుకొని వారి ముగ్గురిని రక్షించ మన్నారు వారి కోరికను మన్నించకుండా నరిగ్గా కరాచీ కాంగ్రెసు సమావేశ సమయం చూసి భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్‌లను బ్రిటిషు ప్రభుత్వం వురితీంది ఆ రోజుల్లో ఆ ముగ్గురు యువకులు, భారత్ మాతకు జైయంటూ ఏ విధంగా ఉరికంబాలను కౌగలించుకుంది. కథలు కథలుగా పత్రికల్లో వస్తేని చదువుతుంటే, శరీరం పులకరించేది ఆమహాద్యాగ్యం మనకుకూడా ఎప్పుడు చదువుతుంటా అని మనస్సు ఉవ్విళూరేది! ఆనాటి వారి త్యాగాలను యీనాడు చూస్తే ఎవరి కోసం వారు చేసిన ఆత్మార్పణం? ఎందుకు వారి కాలెత్తి ఆనందం? భావి భారత పౌరుల సౌఖ్యంకోసం వారు చేసిన స్వతంత్ర పోరాటం యుద్ధాలు ఓడిపోయారు ఆ పోరాటం యువకుల మనస్సులో పాతుకుపోయారు గాంధీజీ కోరిక మన్నించకుండా ఆ ముగ్గురి యువకులూ కత్తులకు నులిమివేయటంతో యావద్భారతదేశమే తన కుత్తుక నులిమినట్లు, వుక్కిరి బిక్కిరి అయింది విప్లవ లోకమంతా మరింత కత్తులు దూసింది అప్పుడే గాంధీజీ "గాంధీ-ఇర్విన్" ఒడంబడిక చేసుకొని సత్యాగ్రహోద్యమాన్ని శాంతాన్నిలికంగా ఆపారు. అప్పుడే జరిగింది కరాచీ కాంగ్రెసు అందుచేత, విప్లవవాదులైన యువకులు చాలామంది, నెల్లగులాబీ పుష్పములను గాంధీజీకి, ఆయనశాంతాత్మిక రాజీ మార్గములను నిరశిస్తూ, సమర్పించారు కాని గాంధీజీ శ్రీ సుభాష్ అధ్యక్షతన విప్లవవాదులైన యువకుల మహోపభ జరిపి వారి వుద్దేశాన్ని కార్యరూపంలో శాంతియుత మార్గంలో పెట్టాలని ప్రయత్నించారు ఈ ప్రయత్నాలన్నీ 1937లో కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత జీవితాంతం ద్వీపాంతరవాస శిక్ష అనుభవించుచున్న అండమాను ఖైదీలను, జైళ్ళలో అనేక సంవత్సరాలుగా ప్రగుమన్న యితర విప్లవ వాదులను విడుదల చేయటంతో

డాక్టర్ పి. తిరుమలరావు

కాని, వారందరికీ, గాంధీజీమార్గంలోని దురగ్రహిత్వం గోచరించలేదు

భగత్‌సింగును అతని అనుచరులను వురిశిక్షనిరోధనానే నేను స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షకు వెళ్లుతున్నా వాకిట్లో అడుగుమీద కూర్చొని పాఠాల చదువుకుంటున్న. ఉదయం 8, 9 గంటలయింది 10 గంటలకు పరీక్ష ఆంధ్ర పత్రిక వచ్చింది ఆరోజుల్లో ఆంధ్రపత్రికి ఒక్కటే కాగు దినపత్రిక! మాఅమ్మగారు లోపలవుండి పేపరులో భగత్‌సింగు మరణవార్త చదువుతున్నది మా తమ్ముడు లోపలకువెళ్ళి పత్రికలో వున్న సంగతి గ్రహించాడు మా అమ్మ మా తమ్ముడితో "ఒరేయ్! అన్నయ్య యిప్పుడే పెద్దవి తమ వెళ్లుతున్నాడు భగత్‌సింగును వురితీశారని చెప్పవద్దు" అని చెప్పింది పరేసని అక్కడ చెప్పి మా తమ్ముడు, వార్తగారకు పరుగెత్తుకొనివచ్చి "అన్నయ్యా! నీతోటి అమ్మ ఒక విషయం చెప్పవద్దన్నది అది ఏమిటంటే భగత్‌సింగును వురి తీశారట" అని చెవులో చెప్పి వెళ్ళిపోయాడు! మనసు చివుక్కుమన్నది పుస్తకాలు అక్కడే పారేసి గబగబా లోపలకు వెళ్ళి పత్రిక చదివి. కొంతసేపు విచారించి తిరిగి నా పరీక్షకు నేను వెళ్ళాను. ఆరోజు ఈ వార్త విని కన్నీరు కార్చని యింగితజ్ఞులు ఎవరూ వుండరు. యావద్భారత దేశము భగత్‌సింగు, రాజగురు సుఖదేవ్‌ల తలిదండ్రులతో సమంగా దుఃఖించినదనటంలో అతిశయోక్తి లేదు!

ప్రతియింటా భగత్‌సింగు, రాజగురు సుఖదేవులుముగ్గురుకలసిన ఫోటోలు వెలసినయి "భగత్‌సింగువాట్ నుతలమీద ధరించే వాడు భగత్‌సింగు హాటు, ఫెల్టు హాటులాగా వుండి మన రిబిరుకాని స్టైలిష్ టోపీలాగ ఒక ప్రక్కకు మడవటానికి వీలుగా వుండేది ఇది బూడిదరంగు, తదితర నలుపురంగుగట్టిఖద్దరుపూలతోగానీగుడ్డతోకానీ కుట్టిప్రతి ఖద్దరుకొట్టులోనూ అమ్మేవారు గాంధీటోపీలదులు "భగత్‌సింగువాట్" ఫాషన్ అయిపోయింది 32 34 వరకు అంతా అదే పెట్టుకునే వారం. ఖద్దరుకోట్లు, జాకెట్లు, లాల్చీ, భగత్‌సింగ్ హాట్ మా కాలేజీ రోజుల్లో ఫాషన్‌గా వుండేవి

నేను కాకినాడ కాలేజీలో ఇంటర్మీడియటు చదివే రోజులలో శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ప్రస్తుతం "గోరా" నామధేయంతో వ్యవహరింపబడుతున్న పరోపకారి నాయకులు, మాకు లెక్చరర్‌గా వుండేవారు వారుకూడా పైనచెప్పిన డ్రెస్సువేసి విద్యార్థులలో విద్యార్థిగా వుండేవారు పుప్పుపుట్టగానే పరిమళం తెలుస్తుందని ఆ రోజులనుండే శ్రీ గోరాగారు కాలేజీఅధికారులతో ఎక్కువ వివాదం పడుతూ, విద్యార్థులలో ఒకరుగావుండే అనేక కాలేజీలు మారారు. చివరకు పూర్తిగా పరోపకారి నాయకుడుగా తయారయ్యారు వారి అభిప్రాయాలతో మనంపూర్తిగా ఏకీభవించక పోయినా ఆనాటి వారి భగత్‌సింగు హాట్ తోకూడిన డ్రస్సు, సైకిలు మీద సంచారం, నాకు కళ్ళకు కట్టినట్లు వున్నాయి అలాగ భగత్‌సింగు హాటు అడలాది పెద్దలు యువకులు శిరసున ధరిస్తూ భగత్‌సింగు, ఆత్మార్పణచేసిన స్వతంత్రయోధులు త్యాగపు త్యాగులు వారిపట్ల మనస్సుమీద ప్రభావిలుపున్నట్లు కనిపించింది

1933 మొదలు 40 వరకు విద్యార్థి ఉద్యమంలో పాల్గొంటూవుండే వాడిని స్టాన్లీ మెడికల్ కాలేజి హాస్టలులోని, ఆత్మహత్యలకు అడిరస్టే యువతి యువకుల్యాయలు ఆ వుద్రేకంలో మరచిపోయారు నేను ఎంత అరచినా నా మొర మొదట్లో ఎవరికీ వినిపించలేదు నేను మాత్రం పోలీ వారిని గదిలో ఒక మూల భద్రంగా వుంచి, వారికి మీ ఫరవాలేదని హామీ యిచ్చి, నా మిత్రులను ఎలానో కేకలు వేసి, సమాధాన పరచి, అలుపులు తెరిపించి, తిరిగి లైట్లు తప్పించా. అప్పుడు పోలీసులకు వ్యతిరేకంగా యీ గోలచేసిన వారిలో నా అరవ మిత్రుడు వెంకటేశం అనేవైద్య విద్యార్థియుంటా నా కళ్ళల్లో మెదులుతూనే వున్నాడు. అతనొక కానీ తీసుకొని లైటులో పెట్టి షూటే చేసి దీ పాలన్నీ ఫ్యూజ్ అయ్యేటట్లు చేసాడని నా తో తరువాతచెప్పాడు. పరీక్షలయిన తరువాత ప్రతిష్ఠువారి మిలిటరీలోకూడా చేరాడు! ఆవేళలకు అళయాలకు, జీవిత సమస్యలకు బట్టి సంబంధంలేకుండా పోతుంది సుమండీ

అప్పటికప్పుడేసమన్న పోలీసు వ్యాన్‌లో ఎక్కించుకొని పోతుంటే స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు కాలేజీ ఐ.డి ఇన్‌స్పెక్టర్ సామ్యూల్ నన్ను కమ్యూనిస్టు ముఖ్యులలో లెక్క వేసి ఎంతో పరిచయం వున్నట్లు, చూడండి మన ఆంధ్రపార్టీకి దేశ మొత్తంమీద చాలామంచి పేరు వున్నదండీ అని ఏదో మాటలలో యిరికించి, నా చేత కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుందరయ్య వగైరా లాల గురించి పలికిద్దామని ఆశపడ వుదేశం. దాదాపు 1 40 వరకు నామ పడియులు. కాంగ్రెసువాడు అంతా కలిసి మెలిసి కాంగ్రెసు దగ్గరా జాతీయోద్యమంలో పాల్గొంటూవుండే వారని ప్రజల కాంగ్రెసు నాయకులు చాలామంది అజ్ఞాత వాసంలో వున్న కమ్యూనిస్టు నాయకులతో చేతులు కలిపి పనిచేస్తూ వారి రహస్యంగా నివాసం యిస్తూనాని మరచిపోకూడదు ఆయిన అడిగిన ప్రశ్నలన్నిటికీ నాకు విద్యార్థి వుద్యమం, జాతీయ వుద్యమంలో తప్ప కమ్యూనిస్టు పార్టీగా నా కెవరితోనూ సంబంధంలేదని నేను కమ్యూనిస్టు పార్టీ మెంబరు కానని చెప్పా అవేళ రాత్రి జైలులోనే వున్నానేనుకుంటా మరోరోజు అవగానే నాకు వర్జరి ప్రాక్టికలు, పరీక్షలు ఉండటంచేత. మా ప్రిన్సిపాలు, డాక్టరు టి యస్ తిరుమూర్తి

(మిగతా 4వ పేజీలో)

పగార్పణం

తన ఇల్లనుకున్నది తనది కాకపోతుంది పరాయి ఇలనుకున్నదితనదౌతుంది. అద్దులూ ముద్దులూ చేసి పెంచి మనుషులు దూరమౌతారు అన్యుడనుకున్న మనిషి తనవాడౌతాడు ప్రతి కూతనువూ పంచియిచ్చిన అమ్మతో రక్తబంధం త్రెంచుకోవలసివస్తుంది అమ్మలు అమ్మఅయ్యే అర్హతకోసం మోసపోతూ గని వ్యక్తిమీద మోహంపెంచుకోవలసి వస్తుంది జీవితాన్ని ఎదుర్కొనే సామర్థ్యం ఋజువు చేసుకునేందుకు జీవితాన్నే పణనాడవలసివస్తుంది సమగ్రత ఉంటే సాంప్రదాయ అవుతుంది కొత్త ఇంటికి అసమర్థురాలైతే అధికారాలన్నీ అణిగిపోతుంది

* * *

కన్నెమనసులో వేయి సంవత్సరాలు పూస్తాయి పూవరదానికి వేచియున్న పూవు మొగ్గలాగా మనిస్సు ఏదో శుభ క్షణాన్ని పరీక్షిస్తూ ఉంటుంది ఏవో కలలు ఏవో అలలు తలచూపి మలగి పోతూ ఉంటాయి

మూడో పెళ్ళికి మోజుపడ్డ మునలి లక్షాధికారి తన నందనవనం వాటికి దిబ్బలాలేస్తూ కొన్నాళ్ళు అనిల మాతం తన్న దీపంలాగా ఆనందం రెపరెలాడుతుంది లక్షలు కట్టే రాజ మహళ్ళను వదిలేస్తాను పెద్దలు. చిన్న వాళ్ళతోనే తేలిపడిలేరుకునై వాబరక వచ్చునని పడుతుంది మనస్సు లక్షాధికారి నక్షత్రమౌతాడు కన్నెరికాలకు గండం తప్పుతుంది చిన్నవాడితో పెళ్ళి అయిందని ఆశ చిగురు దొడిగినా అర్థస్థాయి హాహాకారం చేస్తుంది.

స్త్రీ జీవితోపోద్ఘాతం ఎంత మంది భర్తలు చదువుతారు? చదవరు కానుకు రాగానే పాఠం మొగిలెత్తేస్తారు సరస్వతికి మొదటి పాఠంలోనే చాలాకాలం మేవ పదాలు వచ్చాయి అరిష్టపాదం, అవాచ్యరోగం పునర్వివాహం, అరిందాలైన అభందులకే అర్థంకాని మాటలు జీవిత పర్యాయంగా పనదేవత లాగా నిర్ణ నిర్మలమైన అంతఃకరణాల సరస్వతీకం అర్థం అవుతాయి? శ్యామ్ వాటిని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాడు

సరస్వతికి శ్యామ్‌కూ గడియవేసి ఉన్నతలుపే అడ్డం తలుపు కటువైన అతనూ ఇటువైపున ఈ మెలివులూనించుకొని కూర్చున్నారు ప్రాణాలన్నీ నిద్ర పోతున్నాయి ఆ ఇద్దరికీ నిద్రేంటి అల్లగా వెలుగుతున్నాయి రాత్రి

శ్యామ్‌కి చాలాసేపటికైన మనస్సు మంచిగా ఉన్నప్పుడు బ్రదుకొక నవ్వుల పాటగా కాలక్షేపం చేయాలనుకున్నాడు దైవశక్తి వ్యతిరేకించి తనకు విశ్వరూపాన్ని ప్రసాదించింది అరణ్యాలలో నౌకరీ, ఏ పొడల పాము ఎప్పుడు ఊదిందో ఒళ్ళంతా నల్లటి మచ్చలై పోయాయి. పాము ఒంటి

తీర్థప్రసాద

మీద లాగా వేపెండ్లి అయిఇంకా ఆర్నెల్లయినా కాలేదు; రంపు ఇసా దీనితో కళ్ళలోలాగా మునిగి పోయాయి

ఆ తర్వాతంతో తుపాను: సరస్వతికి రెండో పెళ్ళి చేస్తామన్నారు అన్నలు. ఆమె అంగీకరించాడు

"దైవం చేసిన అన్యాయాని కత నెలా భాద్యుడు? అలాంటి లోపంవాళ్ళే వస్తే నేనూ మీరు చెప్పే శిక్షకు గురి కావలసిందేనా? ఈ దుర్నీతులు నాకు చెప్పవద్దు మా ఇంటికి నేను వెళ్తాను. పంపెయ్యండి" అని చెప్పింది

వాళ్ళు తన మాట కంగీకరించలేదు తనే వచ్చేసింది వచ్చిందే చాలునని అమ్మా నాన్న ఆమెను శృంగారించి గదిలోకి నేలేశారు. అతనికి మతి పోయింది

ఆమోహన రూపాన్ని చూచి చూడగానే పెళి నాటి కలలన్నీ గగనగమనిగంటల్లాగా ప్రోగాయి మనసులో పరాన్నం అగ్ని హోత్రం భగ్గుమన్నాది రక్త కణాలు రంయిమని పెదవుల మీదికి వస్తేళాయి చాచిన హస్తాలు అశ్యాలాడం వలువుతాయేమో అని భయపడి, ఆమెను గడపవదతలికి నెట్టేసి తలుపు గడియ పెట్టుకొని ఒక్కడే లోపల కూర్చున్నాడు శ్యామ్ ఆమె అంటే అసహ్యం లేక కాదు!

ఆతని మనస్సులో ఎన్ని అగ్ని పర్వతాలు రాజుకున్నాయో భగవంతుని కెరుక? విశారమెన తన రుపు తన అసహ్యం చేస్తున్నాది. పది మందిలోనికి బోజనం చేయడానికి గాని టిఫిన్ తిన డానికి గాని తనకుకిడియంగాఉంటుంది దేవేంద్రుడి కళ్ళలాంటి మచ్చలతో వీధిలో నడుస్తుంటే అందరి దృష్టి తన మీదే ఉంటుంది ఆకలి వేసి అన్నం తిన బోతే హోటలు వాడు రానివ్వడు. దాహంవేసి మంచి నీళ్ళకెళితే తమ గ్లాసుల కాలోగ ఉంటుకుంటుందేమో ననిభయపడతారు గృహస్థులు.

లోకం నుంచి వెలివేసినట్లయింది తన జీవితం మనుషులతో మెలగాలనీ, వాళ్ళతో ఆయిలాబాయిలాగా ఉండాలనీ అతని మనస్సు పడేది. కానీ వాళ్లు తన్ను చేరనిస్తేనా? మనుష్యుల మధ్యనే బ్రదుకుతూన్నా. తనది అరణ మృగం జీవిత మైపోయింది లోకం అంత అగు

రామరహోలు

వెంకటసుబ్బారావు

ప్రవాహంగా ఏర్పాంచుకుంటున్న తన రూపాన్ని ఇంకో అమాయిక జీవితం మీద గద్దలాగానికి తన కేం హక్కుంది? ఆమెమాత్రం తన్నందుకు ఏవగించుకోదూ? ఆమెకుమాత్రం ఆశలూ సాధలూ ఉండవూ? బాటిసన్నింటిని కోరేవి ఆమె జీవన వసంతంలో వన గండ్ల వాన కురిపించడానికి శాంతవరూ? ఆమె మేలుకోరిన భర్తేతనై తే ఆమెకు అన్నలన్నట్లే. ...

శ్యామ్‌కు దుఃఖం వచ్చింది కన్నీళ్లు కార్చవద్దని కళ్లను అజ్ఞాపించాడు

కిరగిపోతూన్న వివాహ స్వప్నాన్ని తలుచుకుని మనసు విలవిలలాడింది జీవన్ని మారణహోమంగాచేసి తనలో తాను దహించుకుపోయాడు శ్యామ్ ఆ హోమకుండంలో సుఖాభిలాషలూ ఆశలూ ఒక్కటొక్కటే సమిధల్లాగా కాల్చేసుకున్నాడు శరీరం అల్లరిపెట్టి దగ్గు తిరిగింది అలరిచేసే పిలలను తోడపళంపెట్టి కెద్దలు శిక్షించినట్లు అందిన చోటల్లా గిచ్చేసుకుని దాన్ని దండించాడు!

గతను కారణంగా తేని భగవంతు డామె ఒంటినిండా పెట్రోలుపోశాడు కాలు దానికి అగ్గిపుల్ల అంటించకూడదు అనుకున్నాడు శ్యామ్

* * *

కాలామగ వాకంలో అయోమయ లోకం అయోమయలోకంలో అంతు లేని అరణ్యం. ఎవరో వెంటబడి తరుముతున్నారు పరస్వతిని కొప్పుకుంటూ రొప్పుకుంటూ పరుగెత్తుతున్నది తన దారిలో భయంకరమైన గర్జనలు గుండెలు గడిసెలు పడుతున్నాయి. కాళ్ళకేదో ఉమ్మలాంటిది తగులుకున్నది క్రింద పడిపోయింది. ఏదో త్రాడు లాగేసుకుంటున్నాది తనను.

ఇంతలో "నాయలమారీ! ఇదే నీకు శిక్ష" అని ఒక అరుపు ఎక్కడో తీక్ష మన్న ధ్వని ఉమ్మలెగిసిపోయింది ఏదో తెయ్యలేవదీసింది తనను. తన ఎదుట నిలువబడి ఉన్నాడొక రోయదొర. పడుచువాడు. చేతిలో విల్లూ అంబులూ; చెవులకు వంగకుండలాలూ; నడికి తిత్తి జుట్టుముడి; పరిమళిస్తే ఆకారం చేతులతో పొదివి తన్ను పట్టుకొనబోయి జారిపోయాడు. అతడు నవ్వుతూ అన్నాడు.

"రొండాపిళావం ఆరీపిల్లా!" కొండదేవర చంపేసినాడు. బయంలేదు! పిల్లా పదముందుకు, పదముందుకు".

చల్లని గాలిలో మల్లీ చప్పుడు.

"చూసినా అవు పులికి? అంబులేత బట్టు ముల్లు దొడిగినాడు రెప్పలార్పకు పిలా! మీదపడిపోతాది పులి కనిపించగానే ముల్లికినిదిడు" అని పిల్ల అబ్బాయి తన రేకిత్పాడు. ఇద్దరూ ఒక పొదలో దూరారు కోనదొర అడవుల తిప్పు తిరిగాడు, దూరంనించి ప్రతిధ్వని వినిపించింది తను విల్లెక్కు పెట్టి సిద్ధంగా ఉంది తుణంలో ఒక మచ్చల పులి గాండ్రుగాండ్రుకుంటూ వచ్చింది అడవులికోసం తన బాణం వదలింది అది దాని కొక్కు

(మిగతా తీవ పేజీలో)

తిరుగుడు తలపులు

ప్రజాస్వామ్యయుగంలో సామాన్యుడదే రాజ్యం అంటూరు సామాన్యుడు అసామాన్యుడయి రాజ్య పరిపాలన చేసేశక్తి పొందగల్గుతున్నాడు ఇటువంటి ప్రజాస్వామ్య పరిపాలనని ఖచ్చితంగా అమలు జరుపుతున్న దేశం కిటను అని చెపుతారు కొళ్ళు కుట్టేవాడు కార్మికుడు రైతు గుమాస్తా మొదలైనవారు కాల్చిమంలో. ఉన్న అవకాశాలు వినియోగించుకుని స్వీయ ప్రతిభవల్ల ప్రధాని పదవులు పొందిన ఘట్టాలు మనకు తెలుసు తక్కువ స్థాయి నుంచి మంచి ఉన్నత స్థాయికి పోయిన వ్యక్తిని అసామాన్యుడు అని అంటాం. సామాన్యులకు లేని ఎన్నో గుణగణాలు ప్రతిభ అతనిలో వుంటాయి

మానవాతీత శక్తులు దృష్టిలో పెట్టుకుని వ్యక్తుల విలువలు కొలిస్తే వాళ్ళని కూడా అసామాన్యులఅగలం(ప్రకృతికి దురిది అన్నిఆశ్రమాలు మాని తిన్నగా సన్యాసాశ్రమం చిన్నతనంలోనే స్వీకరించి భగవదారాధనకు అంకితమైన వ్యక్తి మానవాతీతుడే. కర్మకాండ ద్వారా నిత్యమూ పూజచేసేసామాన్యుని మించి, అత్యున్నత దైవశక్తులుపొందిన మానవుడు తిన్నగా దేవుణ్ణి చూస్తూ, నిమగ్నుడై ధ్యానం చేయగల్గినవుడు. అతన్ని అసామాన్యుడుఅనగలం. వివేకానందస్వామి, పరమహంస ఈ తరగతి వారు సామాన్య మానవులకు తెలియని విచిత్ర ఉద్యమాలు నడిపించి. ప్రజలలో నవచైతన్యతీసుకువచ్చిన గాంధీజీవంటి మహనీయులు అసామాన్యులే మనకంటి ముందుగా గాజులపెంకులు నమిలిమింగేవాడు, పొట్ట మధ్యనుంచి కత్తిదూసుకుపెట్టుకున్నవాడు. ముళ్ళమీద పడుకున్న సాధువు, అగ్గిమీద నడిచే దేవతాధర్మకుడు గంగాళం గారెలు తినగల బ్రహ్మాణుడు అన్నమే లేకుండా ఆరు నెలలు ప్రతకగలిగిన మనిషి ఈ మధ్య మా డ్రిడిలో కనిపించిన వ్యక్తి, 60సంవత్సరాలనుంచి నిద్రలేకుండా వుంటున్నాడుట. అటువంటివారు, ఒకవిధంగాఅసామాన్యులే నిన్ను మా భార్యను చావలితిక కొట్టడమే తనపరమావధిగా ఎంచే ముక్కోపి భర్త. "చిల్ మోహారంగా" అంటూ విధుల్లో స్వేచ్ఛగా తిరుగుతూ ఉనా సాలిక్షిపిచ్చివాడు ప్రేమ పెరవ భరించలేక ఆత్మహత్యకు అడిరస్టే యువతి యువకులు-ఆహార సమస్య పేరుమీద బ్లాకు మార్కెటు చేసే ధనాశాపరులు కోట్లు బ్యాంకుల్లో పెట్టుకుని మిరపకాయ మాడ్కుకు తినే లంచాలు చేతిలో కానీ లేకుండా లక్షలు అప్పుచేసి దివాలాతీసి నటుగడిపే సాహస వ్యాపారాలు-ఎన్ని సినిమాలు (బాగినా, మతి నిబ్బరం పెట్టుకుని చలాకీగా తిరిగే (త్రాగుబోతులు-మనసికంగా విచిత్రపరిణామాలుపొంద గలిగిన అసామాన్యులు వ్యక్తియొక్క అసామాన్య ప్రతిభ అనుసరించి 'అసామాన్యుడు' అన్న పదానికి వివిధ దృష్టిల్లో వివిధనామాలు ఉన్నాయి 'మహాఘటివాడు' 'జలే' కిలాడీ. 'గజదొంగ' 'దైవ స్వరూపుడు' 'బహ్మాండ నాయకుడు' 'దిట్ట' 'మాయలమారి' 'తిక్క మనిషి' 'అసాధ్యుడు' 'పిచ్చి పీనుగ' మొదలైనవి. ఇంద్రధనుస్సులోని రంగులన్నీ ఒక్క తెలుపులోనే వున్నాయన్నట్లు ఇన్ని నామాలుకూడా 'అసామాన్యుడు' అన్న పదంలోంచి ఒక్కొక్కటి విడదీయవచ్చు.

వాస్తవికతకు ప్రాధాన్యం పెరిగిన

పోతురూచి

సాంబశివరావు

యీ రోజుల్లో, మానవతకు ప్రాముఖ్యం పెరుగుతోంది. ఈఅసామాన్యులందరూ ఒకవిధంగా ప్రమాద ఘాయిష్టులే అని అందరి వాదం. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నటు కొందరు అసామాన్యులనుచూసి, ఆ వరవడిలోపోడానికి ప్రయత్నించి, గాలిలో ఎగరలేక కింద పడి కాళ్ళూ చేతులూ విరక్కొట్టుకుంటూ కొందరు సామాన్యులు అసామాన్యుడు అయినవాడిలో మానవత ఉండదని ఆరోపణ సామాన్యుడిగా వున్నప్పుడు మనిషి కష్ట సుఖాలు అర్థమై సానుభూతి చూపడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. సామాన్యుడు అసామాన్యుడై పరిపాలనచేసే స్థితికి వచ్చినప్పుడు మానవుణి, మానవుని నిజ మన్నవి మర్గిపోయి నిరస్థితి, పదవి, సామాన్య [illegible] మీద ఎలాని [illegible] అనే ధ్యాసతో, వాస్తవికతకు దూరమై అసామాన్యులు అవుతారన్నది స్పష్టంగా కనిపిస్తుంది.

ఔన్నత్యం పెరిగినఅసామాన్యుడిమానసిక దృక్పథంలో అధఃపతనం, స్వార్థం పెరుగుతుందని, మానసికంగా వైపరీత్యం పెంచుకుని అసామాన్యుడు సంఘానికి నిష్ప్రయోజనుడై పోతాడుఅనలు నిజంగా సంఘం సమంజసంగా ప్రతకల్గుతోందంటే అసామాన్యుడి పరిపాలనా ప్రతిభకంటె సామాన్యుడి సమన్వయ దృక్పథంవల్లనే పరిపాలన పరితిలో వైవాదీలవుతోందని సామాజిక శాస్త్రవేత్తలు ఒప్పుకోకతప్పదు.

అసామాన్యత అన్నది వ్యక్తులోనే కాదు ప్రకృతిలో కూడావుంది ఒక్కొక్కసారి పిచ్చి ఆనందం విపరీత దుఃఖం మానవుడికి. ఎలావచ్చి అసామాన్యుడిగా తాత్కాలికంగా నిలుచాడో, అల్లాగే ప్రకృతి కూడా సాధిగా ఉన్నప్పేపుండి ఒక్కొక్కసారి ఉప్పెనతో పడుతుంది వేసవికాలంలో విపరీతమైన ఎండలు వేడి గాడ్పులు- అగ్నిప్రమాదాలు, వర్షాకాలంలో వరదలు తుపానులు. తత్సంబంధ ప్రమాదాలు. జాపులు. శీతల దేశాలలో మంచు వర్షాలవల్ల విపరీత మానవనష్టం ప్రకృతి అసామాన్యంగా సంచరించే కొన్ని సంఘటనలు భూకంపాలు, అగ్నికొండల లావా ప్రజ్వలనలు, ప్రకృతిలోంచే సృష్టింపబడిన అణుబాంబుల ధ్వంసం-కూడా ప్రకృతి మరో విధంగా చూపించే అసామాన్య స్వరూపాలు.

అసలు ప్రకృతి స్వరూపంలోనే సామాన్యం. అసామాన్యం, రూపాలు ప్రతిరోటా కన్పిస్తూనే వున్నాయి ప్రతిరంకుస్వర్గమే సృష్టించగల్గిన విశ్వామిత్రుడు కరువుకాలంలో కుక్కమాంసం భక్షించవలసిన విశ్వామిత్రుడు. అసామాన్య రూపాలు ఒకనిలోనే పరిస్థితుల వల్ల వివిధసమయాల్లో గోచరించాయి అనేలుమానవతత్వంలోనే అసామాన్యం సామాన్యంకూడా ఇమిడి వున్నాయి దేన్ని ప్రకోసించ [illegible] అది బయటకు వస్తుంది అలా [illegible] పెంచ [illegible] మాత్రం అంది [illegible] అనుకున్నట్లు రావు. అదే ప్రకృతి అసామాన్యస్వరూపం.

స్వర మాధుర్యంలో
నవ పరిమళాలు
Sharp JHANKAR

షార్ప్ ఝంకార్ శ్రేణి
ట్రాన్సిస్టర్లు • రేడియోలు • రేడియోగ్రాములు
హయకాన్ ఎలెక్ట్రిక్ కం. లి. జపాను, వారి సాంకేతిక సహాయముతో నిర్మితము

JHANKAR

తక్కువ ధరహార్డ్ నం. 197008
ట్రాన్సిస్టర్ రేడియోలలో అగ్రగణ్యులు

మోడలు టిపి-053
6 ట్యూబులు, 3 వ్యాండ్లు
ఎఫ్ఎం అండ్ ఎస్/డిపి కనెక్షన్
అల్రాలు కెక్కలతో పెర్ఫెక్ట్ క్వాలిటీతో
వెల ఎస్/డిపి రు. 290/-
ఎఫ్ రు. 275/-
ఎక్స్‌ట్రా సుంకము, పన్నులు అదనము

మోడలు టిఎక్స్ఎస్-336
8 ట్రాన్సిస్టర్లు, 2 వ్యాండ్లు
స్పష్టమైన షార్ప్ వేవ్ ధ్వని కోసం లోపల అమర్చిన లాంగ్ ఏంటీనా. స్పష్టమైన ధ్వనికోసం సెలెక్టివ్ స్పీకర్. వెల రు. 325/-
ఎక్స్‌ట్రా సుంకము, పన్నులు అదనము

మోడలు యుఎల్-184
ఆర్ ఎఫ్ ఎస్ ఆండ్ ఎస్/డిపి
6 ట్యూబులు. 4 వ్యాండ్లు
ఆర్ ఎఫ్ స్టేజి. లాస్ 2 స్పీకర్ ధ్వని విడుదలకు వెల రు. 375/- ఎక్స్‌ట్రా. సుంకము, పన్నులు అదనము

మోడలు హెస్ఎస్-484
హై ఫిడిలిటి మోడలు
8 ట్యూబులు, 4 వ్యాండ్లు
ఆర్ ఎఫ్ స్టేజి, 3 స్పీకర్లు
వెల రు. 475/-
ఎక్స్‌ట్రా సుంకము, పన్నులు అదనము

రేడియో విభాగము,
ఇండియన్ ప్లాస్టిక్స్ లి
బొంబాయి

ASP/IR-47 MAL

వెస్ట్, సౌత్‌లకు జోనల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఇండియన్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, లోటస్‌హౌస్, 33 ఎ, వెరెన్‌లైన్స్, బొంబాయి-1

Sharp JHANKAR డెమాన్‌స్ట్రేషనుకు
ది జనరల్

ఈవారం గ్రహబలం

11-10-1964 మొదలు 17-10-1964 వరకు

రచన:- ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి, మెయిన్ రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్విని భరణి కృత్తిక 1)

ప్రభుత్వాధికారులతో మీరు చేసే సంప్రదింపులు వారమధ్యంలో తప్పక అనుకూలించ గలవు మొదటి మూడు రోజులలోనూ మీ శరీరంలో అనారోగ్యం చేయటంగాని, కుటుంబ విషయాలలో ఏవైనా తగాదాలు ఏర్పడటం గాని జరగవచ్చు. కాని ఎట్టి పరిస్థితులలోనూ మీరు తల పెట్టిన పనులు నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉంటాయి. మీ తోటి వారూ, ఉన్నతాధికారులూ ప్రతి విషయంలోనూ మీకు ప్రోత్సాహమిస్తూ మీ పురోగతికి దోహదపడుతూనే ఉంటారు. పత్రికా సేవ్యవహారంలో ఆసక్తి గలవారు శ్రమే సంపాదనగా జీవితంలో స్థిరపడటానికి తగిన సన్నివేశాలు చేయగలుగుతారు. ఆర్థిక విషయంలో చెప్పుకోదగిన యిబ్బందులేవీ ఉండవనే నిర్ధారణ చేయవచ్చు. కోర్టు విషయాలూ శుభఫలితాలనే యివ్వగలుగుతాయి.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీకు సంబంధించిన వరకంలోనూ తగినంత ప్రోత్సాహాన్నిచ్చే వాతావరణం ఈ వారంలో ఉండకపోవచ్చు. కాని ఏవిషయంలోనూ మీకు అపజయమంటూ ఉండదు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో పురోభివృద్ధి సంగతి మీరు చేసే ప్రయత్నాలు వృథాకాజాలవు. వారమధ్యంలో పాడుమాడిన వాతావరణం తమంతట తామే వారాంతానికి తొలగిపోగలదు. ఏదో కారణంగా మీ బంధువులతో గానీ, మిత్రులతో గానీ మీరు తగాదా పడవలసిన పరిస్థితులు గుర్తుడనచ్చు. కానీ వాటి పర్యవసానం విరోధం మాత్రం కాజాలదు. మీ ఆరోగ్య విషయంలో గానీ, కుటుంబ విషయాలలోగానీ, ఆర్థిక విషయాలలోగానీ సామాన్యమైన సంతృప్తి మాత్రమే అభిస్తుంది. వారాంతానికి మీరు విహారయాత్రగా మీ బంధుమిత్రులతో గానీ, మీ కుటుంబంలోని వ్యక్తులతో గానీ, కలసి పడగ్గరి ప్రదేశానికైనా ఆనందోత్సాహంగా తిరిగి వస్తే సాయంకాలం కలవడుతుంది.

మిథునం

(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3)

మీ చుట్టుపక్కల బంధువులుండి పరోక్షంగా శుభవార్తలు అందే సూచనలున్నాయి. ఈ వారంలో కనిపిస్తున్నది మొదటి మూడు రోజులలో మీ ఆర్థిక పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉంటుందని చెప్పటంలో సందేహంలేదు. మీ జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ మీ బంధుమిత్రుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందనే చెప్పవచ్చు. విలువైన వస్తువులు మీ అంతట మీరు కొనుగోలు చేయటంగాని, ఎవరైనా మీకు బహుమతిగా యివ్వటంగాని జరిగే సూచనలున్నవి. వ్యాపార రంగంలో ఏదో శాశ్వతమైన యిబ్బందులు తలఎత్తుతూనే ఉండవచ్చు. రాజకీయాలలోను, యితర వృత్తులలోనూ ఉన్నవారు అధికమైన బాధ్యతలను నైనా వేసుకొని తమ ధనాన్ని ఆరోగ్యాన్ని కొంత కోల్పోయే సూచనలుంటాయి. వారాంతానికి అనుకూలం ఏమీ జరగకపోయినప్పటికీ మీ వ్యక్తిత్వానికైనా ఒక కన్ను వేసి ఉంచటమే మంచిది.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కొన్ని విషయాలు సరళంగా సాగుతూనే ఆనందోత్సాహాలతోనూ గడిచిపోతుంది. మిమ్మల్నెవరైనా సరదాకి హేళన చేసినా మీరు దాన్ని పట్టించుకోవటమే మంచిది. మీ ఆర్థిక పరిస్థితి యిబ్బందులలో కంటె చాలా మెరుగుగా ఉంటుందనే చెప్పవచ్చు. మీరు చేసే ప్రయత్నాలూ కేవలం వృథా అయి సానుకూలం లేదు. మీ వ్యాపార వృత్తి ఉద్యోగాలలో మీరు సాధించిన అభివృద్ధిని చూచి మీ సన్నిహితులైన వారందరూ మిమ్మల్ని అభినందించగలరు. వారాంతంలో మీరు మీ ఆరోగ్య విషయంలో శాస్త్రజాగ్రత్త వహించాల్సి ఉంటుంది. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకు విజయమే కలుగుతుంది. ఉద్యోగంలో ఉన్న కొందరికి ఉన్నతాధికారం లభించటం, దానితో పాటు పల్లెకు దిశలో ఉన్న ఏ ప్రదేశానికైనా బదిలీ కావటం జరగవచ్చు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీరు ఎంతప్రయత్నించినా మీ గృహసంబంధమైన విషయాలలోగాని, ఇతర విషయాలను గూర్చి గాని, అనిశ్చితంగా ధనవ్యయం చేయకుండా ఉండలేకపోతారు. దాని మీ తర్వాత మీకు పూర్తిగా అర్థమవుతూనే ఉంటే తప్పితే మీరు ఈ విషయంలో పూర్తిగా నిద్రించే అవకాశం ఉంది. కృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ ఉన్నవారు ఏ తీరు యిబ్బందులకో గురికావచ్చు. వారాంతానికి మీకు అనుకూలం ఏమీ కనపడకపోవచ్చు. కాని తర్వాత తప్పక మీ ఆశయాలు పూర్తిగా నిద్రించే అవకాశం ఉంది. కృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ ఉన్నవారు ఏ తీరు యిబ్బందులకో ఎదుర్కొంటూనే ఉండవచ్చు. వారి యొక్క ఆలోచనలు కార్యరూపం దాల్చటం చూచి మురిసిపోగలుగుతారు. కోర్టు విషయాలూ, స్పెక్యులేషన్ మీకే అనుకూలమైనప్పుడు కలించక పోవచ్చు కుటుంబంలోని వాతావరణం చాలా సౌఖ్యాన్నిచ్చేదిగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2)

మీ మిత్రులు పైకి ఎంతమంచివారుగా కనిపించినా, వారి మాటలను అతిరాలా నమ్మటం మంచిదికాదు. వారి వాగ్దానాలు హృదయ పూర్వకమైనవి కావనీ, వాటినిమన్నించుకూర్చుంటే నష్టపడటమే తథ్యమనీ, గ్రహించడం మంచిది మీ ధనవ్యయాలను గూర్చి యిప్పట్లో ఏ ఆలోచనలూ చేయటం మంచిదికాదు మీ వ్యాపార సంబంధమైన విషయాలలో ఎవరితోనైనా ఒప్పందాలు చేసుకొన దలచుకుంటే ముందుగానే దానిలోఉండే లగుపు నిగుపులను క్షుణ్ణంగా అర్థం చేసుకోండి మీ వ్యక్తిత్వ విశేషం వల్ల బుద్ధి బలం వల్లా, కోర్టు విషయాలలో విజయాన్నే సాధించగలుగుతారు. ప్రత్యేకమైన పట్టుదల మీ విషయాలలో అత్యంతమైన జాగరూకత అవసరం అవుతుంది మీ కుటుంబ ఆరోగ్య ఆర్థిక విషయాలలో కూడా, తగినంత మెలకువతో వ్యవహరించటమే అవసరం ఈ వారపు ఆద్యంతాలు అన్ని విధాలా మీలో ఆనందోత్సాహాలను నెలకొల్పగలవు.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొందరికాలం వ్యవధిలోనే ఎన్నో బాధ్యతలు నిర్వహించవలసిన పరిస్థితి మీకీ వారంలో ఎదురుకావచ్చు. కాని మీ కార్యదీక్షవల్ల మీరు విజయాన్నే సాధించుకోగలుగుతారు వారమధ్యంలో ఈ విషయాన్ని గూర్చి మీమనస్సు చికాకుతో నిండి ఉండే సూచనలున్నవి. మీ వృత్తి వ్యాపారం ఉద్యోగాల విషయంలో ప్రత్యేకమైన మార్పు ఏమీ ఉండదు ప్రభుత్వాధికారులతో మీకు ఏర్పడే సంప్రదింపులుగాని, సాధారణంగా మీకుండే వ్రేగుకాళ్ళలుగాని పూర్తిగా సడలుమవుతాయని చెప్పలేము అలాగే కోర్టు విషయాలూ స్పెక్యులేషన్, మీకు విజయాన్ని కలించకపోవచ్చు మీ ఆరోగ్యంకూడా అంతగా సంతృప్తికరంగా ఉండదు. కాని ఈ లోపాలన్నిటినీ మీరు ఎప్పటికప్పుడు విస్మరించేటట్లు చేయగలిగిన శక్తి మీ ఆర్థిక సుస్థితికి ఉంటుంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం యొక్క ఆద్యంతాలలో ఏదో రకంగా నిరాశ నిస్పృహ, మీ మనస్సును ఆవేశించే సూచనలుంటాయి. కాని మిగిలిన అన్ని రోజులందు మీ మనస్సు చాలా ఉల్లాసితమై ఉంటుందనటంలో సందేహంలేదు. వారమధ్య భాగంలో మీకుఅనేక శుభయోగాలుకలగవచ్చు. మీ దగ్గర బంధువుల నుండి ధనరూపంగానీ వస్తురూపంగానీ మీకుబహుమానం లభించవచ్చు సారస్వత సంగీత నాటకరంగాలలో మీరు చేసే ప్రయత్నాలు మీకు ఘనవిజయాన్ని సూచించి పెట్టగలవు లాటరీలూ, కోర్టువిషయాలు స్పెక్యులేషన్, మీకుపరోక్షంతయినా శుభఫలితాన్నే యివ్వగలుగుతాయనటంలో సందేహంలేదు మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు చాలా సంతృప్తి నిచ్చేవిగా ఉంటాయి మీ ఆరోగ్యంలో లోపం కలగకుండా ముందుగానే జాగ్రత్త పడటం అవసరమే కావచ్చు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

మీరు యింతకాలమూలనిపాపాకులుగానే ఉండిన పక్షంలో మీకు కోరుకొనే లక్షణాలు గల జీవిత భాగస్వామిని ఈ వారంలో మీకు లభించవచ్చు విరుద్యోగులుగా ఉన్నవారు స్వతంత్రమైన వృత్తినే పట్టే సూచనలుంటాయి మీ మనస్సు యీ మధ్యలో ఎప్పుడూ లేనంత ఉత్సాహంతో నిండి ఉండటం ఈ వారంలో మీరు గమనించ దగ్గదయింది. మీ సంపాదనలో, లేక మీ వద్ద నున్న డబ్బుతో, ఏకొలదిగానైనా మీ బంధు మిత్రుల ఆనందంకోసం ఖర్చు చేయటానికి మీరు వెనకాడరు యింతకాలమూ మరుగునపడి ఉన్న మీ వాగ్దాటి, చమత్కార సంభాషణ, యిప్పుడు మరల బహిర్గతం కావటం చూడగలుగుతారు! మీ ఉన్నతాధికారులు మీ తెలివి తేటలకు యీ వారంలో ముగ్ధులౌతారనటంలో సందేహం లేదు మీ స్థిరాస్తి వ్యవహారాలను గూర్చిన ఆసక్తి కూడా యీ వారంలోనే మీలో కలత్పన్నమూ, దానియొక్క అభివృద్ధిని గూర్చి మీరు కొన్ని పథకాలు తయారు చేయటమూ జరిగవచ్చు

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఆశలు ఆశయాలూ జీవితంలో చాలా అవసరమైనవి వాటిని నిద్రింపచేసుకొనటంలో మనం అనేక కష్టనష్టాలకు గురికావచ్చు కాని జీవితంలో చివరికి సంతృప్తి వాటివల్లనే లభిస్తుంది అందుచేత మీ మనస్సులో నిరాశ, నిస్పృహా కలగకుండా మీరు జాగ్రత్త పడాలి మీరు చేసే ప్రయత్నమూ వృథాపోదని దృఢంగా నమ్మండి ప్రస్తుతానికి వారమధ్య భాగం మాత్రమే మీకు ఉత్సాహపూరితమైన వాతావరణాన్ని కల్పించగలుగుతుంది మీ ఆర్థిక విషయంలోగాని, మీ వృత్తి వ్యాపారం ఉద్యోగాల విషయంలోగాని ఈ వారంలో సామాన్యమైన సంతృప్తి మాత్రమే లభించవచ్చు మీ కుటుంబంలో కలతలు తలఎత్తకుండానూ, మీ ఆరోగ్య భంగం కాకుండానూ జాగ్రత్తపడటం అవసరం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3)

ఎదుటివారి దృష్టికి మీలో ఎన్నో లోపాలున్నట్లు కనిపించవచ్చు అకారణంగా మీరు చేసే పనులు వారు తీవ్రంగా విమర్శించనూవచ్చు కాని మీ మనస్సులో పెట్టుకొని బాధపడకూడదు మీరుచేసేది న్యాయమా? అన్యాయమా? అని మాత్రమే మీ అంతట మీరు జాగ్రత్తగా ఆలోచించుకొని మీ మనస్సాక్షిగా మీరు వ్యవహరించటమే యుక్తం మీ సన్నిహితులైన వారి జీవితాన్ని చక్కదిద్దటంలో మీరు ఈ వారంలో యీరులు సమస్యలకు గురి అయే సూచనలుంది కోర్టు వ్యవహారాలూ స్పెక్యులేషన్ మీకు లాభదాయకమయేట్లు కనబడటం లేదు మీ ఉద్యోగం మీ ఉన్నతాధికారులు మిమ్మల్ని కొంత అపార్థం చేసుకోనే పరిస్థితులు ఏర్పడవచ్చు ఏ పరిస్థితిలోనూ తొందరపడకుండా, క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించకుండా ఉండటం మీ కెంతయినా శ్రేయస్కరం ఆర్థిక విషయాలలో జాగ్రత్త అవసరమే కావచ్చు.

(శేష పేజీతరువాయి)

గ్రుమ్మడుకాయ పులిబక్క ఎగుర్చు మీదకు దూకి కోయ దొర గొంతును పట్టేసుకుంది"

* * *

భయంతో పొలికేక పెట్టింది జరంతో పరి ఉన్న సరస్వతి అత్తగారు పరిగెత్తుకుంటూ వచ్చింది పిల్లవు గుర్రెట్లో పుప్పొడి వంకర గుడ్డలు పిక్కుంటున్నది సరస్వతి శ్యామ్ పరుగెత్తుకుని వెళ్లి డాక్టరును పిలుచుకొని వచ్చాడు.

* * *

తగ్గినట్టేతగ్గి హఠాత్తుగా పెరుగుతూ వచ్చింది జ్వరం డాక్టరు వచ్చి చూచి సందిలడ్డాలు వచ్చాయన్నాడు ఇంజెక్షను

లలో ఈ వారం యొక్క ఆద్యంతాలు మాత్రమే మీకు తగినంత సంతృప్తినీయగలుగుతాయి

మీన

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి)

మీకు ఎంతో గొప్పగొప్ప ఆశయాలు ఉండవచ్చు కాని అవి సరవేంటా కి అనుకూలమైన వాతావరణము పరిస్థితులూ ఏర్పడాలి అంతవరకూ మీరు ఎంత తొందరపడ్డా ప్రయోజనం లేదు పైపెచ్చు ఆ తొందరపాటువల్ల మీరు మీ సన్నిహితుల ఆదరాభిమానాలను కూడా కోల్పోవచ్చు అందుచేత మీ అభిప్రాయాలనూ ఆశయాలనూ కాస్తంత మనస్సులో కప్పిపుచ్చి అనుకూలత ఏర్పడినప్పుడు మాత్రమే వాటిని బహిర్గతంచేసి కార్యసాధకులు కావాలి గతవారంకంటె ఈవారంలో ఏ కొంతయినా మీకు సంబంధించిన సన్నివేశాలలోనూ అభివృద్ధి కనబడుతుంది కాని దానివల్ల మీకు సంతృప్తి కలగక పోవచ్చు కుటుంబవిషయాలలో కూడా ఏవో భేదాభిప్రాయాలు పొడచూపే సూచనలు కనబడుతున్నాయి కాకపోతే మీకు డబ్బు యిబ్బందులు కూడా ఈ వారంలో తప్పకపోవచ్చు యితరుల విషయాలలో జోక్యం కలగచేసుకొనటంగాని, స్పెక్యులేషన్ లాటరీలు మొదలైనవాటివలు మీమనస్సును పోనియ్యటంగాని మంచిదికాదు

కూపను

పేరు	....	....	....	....
జననస్థలము సమయము, తేదీ	....	....	....	....
ప్రశ్న ప్రాయుచున్న సమయము తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో జతపరచండి)

పార్థఫలం

ఇచ్చాడు. ఏదో పెద్ద మనోభూతం తగిలిందేకాని శరీరకంగా ఇంకా ప్రమాదమేమీ రాలేదన్నాడు. అలాగే ఉంటే కన్నీ గంటలో తలలో రక్తం పోలెక్కువై మనిషి దక్కకపోవచ్చునని అభిప్రాయపడ్డాడు

"శ్యామ్! ఎంత పని చేశావురా? దాన్ని నానా హింసలూ పెట్టింది కాక రెండో పెళ్ళి చేసుకోమని తిన్నేశావా నువ్వు! అసలు నీకు విన్నది మొదలు అదిమనశ్చంచలపట్టి ఈ గతి పట్టి వచ్చింది అన్నలంటే ఎంత భక్తిగౌరవం కాని నీనుంచి నీ చేతి ఏ ఆడది భరిస్తుందిరా? నీ అవరబుద్ధి పుట్టిందా? రాక్షసులాంటి పిల్లలు చంపేశావు" అన్నాడు వాన్నగారు

"వాన్నగారూ! ఇంతవరకూ వస్తుందని కోపేదు నా పరిస్థితి చూస్తూనే అన్నారు కదా! ఆ అమ్మాయిని బాధకంటా దుఃఖ పెట్టి చంపక మెందుకని మనస్తుద్ధిలోనే అలా అన్నాను కాని మొండి పట్టుపట్టింది హింసిస్తేనైనా వాళ్ళిపోతుందనుకుని హింసలు పెట్టాను కొట్టినా తిట్టినా వాటిలో గెలిచేసిన అన్నీ భరించింది మెట్ట విడకూర్చుని అర్థెత్తైనా పట్టి రాత్రి భళ్లున నల్లవాగ్గింది కాని తన మనసు మరుగుపోలేదు" అన్నాడు శ్యామ్

"అరి రాక్షసుడా! మాట మాత్రం చెప్పింది కాదు దాని సంది పోలావన చినిపించేదాకా ఇంట్లో ఇంత ఘోరం మీ ఇద్దరి మధ్యా జరుగుతున్న సంగతి మాకు తెలియకుండే కాదు పుట్టింటి దిక్కరించినన్నాశించివచ్చిన అమాయకురాలిని ఇలా క్షోభ పెట్టడానికి నీ మనసెలా ఒప్పిందిరా? ఈ అగ్నిపరీక్ష అనుభవించడానికేది ఏం పాపం చేసింది? నీ కంటే అదే అలక్షరెట్టు గుణం చూపించుకుంది నీ మొండితనంతో దాన్నికాదు మన్ను ఖూనీ చేశావురా."

"నా బాధేమీ తెలుసు వాన్నగారా? దాని బాగుకోసమే నేను బలికావడానికి సిద్ధమయ్యాను" అన్నాడు శ్యామ్

"అహోరించివల్లే ఉన్నవి నీ తెలివి తేటలు రాయిరా! పాపాణాని బాబా! నీవు ఆత్మ బలికావడానికి ఆత్మను దహించుకోవడానికి కాకేమీ అత్యంతరంలేదు కాని ఆ అమ్మాయి ఆత్మను క్షోభ పెట్టడానికి నీకు హక్కులేదు అలా పెడితే నేను సహించను. నేనే ఈ సన్నివేశాన్ని కల్పించినందుకు కారణ భూతుడనుకొని ఈ అగ్నికి ముందు నేనే ఆహుతి అవుతాను అలా జరగకుండా ఉండాలంటే బుద్ధి తెచ్చుకుని దాన్ని చేరి దాని పాపాణాలు దక్కించుకో" అన్నాడు వాన్నగారు. చాలా సేపట్లోనే మట్లాడారు. వారు ఇంకా శాంతించలేదు

"నీకోరికం రావడానికి కొత్త పెళ్ళికూతురే కారణమని మీ అమ్మ చెడ పాడినప్పుడూ అడిగిందిలే అమ్మాయి కలుగ అని అక్కడా చెలెలూ ఎగతాళి మాటలాడేప్పుడూ ఆ అమ్మాయి పనుపుకుడి ఆరని మన్నులో ఎన్నిళ్ళకాడలను మోసిందో ఎన్ని తుపానులను సహించిందో ఎంత దురపిల్లి పోయిందో నీ లక్ష్యమ్మాయానికే మైనా తెలుసనటానికి! బాగు తెలుసు! అన్నతో మాట్లాడం మానేసింది; అన్నంతినడం మానేశింది. ఏడుస్తూ నీకోసం నిరాహారాలు చేసింది మాటిపోటీ నటలకు కుళ్లిపోయింది. నీకు ఆరోగ్యం రావాలని వేయి దేవుళ్ళకు మొక్కుకుంది గుళ్లకు నిత్యాశన పదకాణాలు తోంది, కోమలు సోలింది, పళ్ళాలు చేసింది. అన్నలు కోప్పడ్డారు. మా మాట వినకపోతే మళ్లీ నీ మొహం చూడమని చెప్పారు. అయినా మనస్సు కాయిలేకుండని ఈ యింట్లో నీ కోసం వెదుక్కుంటూ వచ్చింది నీ పేరు చేసిన పత్యాచారం ఇదే!" అని తుంటాడాడు.

శ్యామ్ వాన్నగారిని చేపులకంటే ఎక్కువగా పేర్మిస్తాడు వారి మాటలను శిరసావహించాడు మనస్సులో తనసంఘర్షణను భరించలేక ఏడ్చేశాడు. సరస్వతి విరుద్ధభావాలు అతని మనస్సును తో చేళ్ల లాగా గుండేశాయి. చివరకు అలిసిపోయిన మనస్సును సరస్వతి శక్తివంతమైన ఆకర్షణ మంత్రం దగ్గరకు రేపుతున్నాడు.

ప్రేమను సర్వశక్తి అమృతంలాగా అభినందించింది అది అభినందనపోయే పక్షి ఆమె నిస్వార్థ నిర్మల హృదయం కావుపే కొరుకుంది ప్రేమలేనికావు కావుకే కావు ప్రాణధారణకు నిష్కల్మష ప్రేమ ఆధారమాత్రం. మాత్రం గట్టిగా ఉంటుకున్నంతవరకే స్త్రీ జీవితశకలకాలమా. అమర ప్రేమకు ఆస్వార్థ బలిదానం అవసరం. అది చేయడం స్త్రీకర్తవ్యం అందరికీ చేతకాదు. సరస్వతికి చేతయింది. పూర్ణఫలం అనుభవించింది.

ఏన్విల్

ఓ క్రొత్త క్రిమిసంహారక అయింట్‌మెంట్ చర్మవ్యాధులకు అమోఘమైంది

చిన్న చిన్న చర్మదోషాలను నిర్లక్ష్యం చేయడం హానికరం. ఓ చిన్న రక్కే చిక్కులు తేవచ్చును. ఏన్విల్ పుండ్లకు ఉపశమనమిచ్చి, మొటిమలను, కురుపులను, కోతలను, కాలిన పుండ్లను అమోఘంగా మాన్పును చికిత్సకు లొంగని తామర, ఎగ్జిమా (ఏనుగు గజ్జి) వంటి మొండి చర్మవ్యాధులు కూడా ఏన్విల్‌కు జవాబు చెప్పవలసిందే.

ఏన్విల్ ఉపశమనకారి, మంచి సువాసన ఉంది బట్టలకు (గుడ్డలకు) మరకలవవు.

చర్మదోషమని తెలియగానే ఏన్విల్‌ను వాడండి
ఓ డబ్బీ ఏన్విల్‌ను అందుబాటులో ఉంచుకోండి

అట్లాంటిస్ (ఇండియా) లిమిటెడ్
(ఇంగ్లండులో స్థాపితం)

ESTD. 1790